# జమీందారు

శ్రీ దుర్గంపూడి సోమరాజు

రాత్రి పన్నెండుగంట లైంది. వెన్నెల పిండి యారబోసినట్లుంది. వసంత కాలపు పిల్లహాయువులు నెమ్మదిగా వీస్తు న్నాయి. వేసవికాలపురోజులగుటవల్ల, నేను వరండాలో మంచం వేసుకుపడుకున్నాను. రాత్రినుంచీ ఒక్కకునుకైనా కునకలేదు. విసుగెత్తి మంచంమీద అటూయిటూ దొర్లు తున్నాను. అప్పుడే కొంచెంగా నిద్ర పడు తోంది. ఇంతలోనే బయటనుండి మూలుగు హీనంగా వినబడింది. ఎవరబ్బా అని ద్వారం తెరచిచూచాను. ఒక నవయౌవ్వనవతి మా చెడీలకు జేరగిలబడి కూర్చుని వుంది. నన్ను చూడ్డంతోనే చేతిని నోటివద్దపెట్టుకొని దాహ మని సౌంజ్ఞ చేసింది. మాటకూడా రావటం లేదు పాపం నేను గబగబా ఒక గ్లాసులో మంచినీళ్లు తెచ్చి నెమ్మదిగా త్రాగించాను. నెమ్మదిగా తీసుకువెళ్లి మా వరండాలో పడుకోబెట్టి "వసూ" అని నా భార్యను పిలిచాను. ఆమె స్థితి చూచి నా భార్య కూడా చాలా విచారించింది. "సోషవచ్చింది పాపం, ఎప్పటినుండి భోజనం లేదో?" అని నాభార్య గప్పున "స్టౌవ్" వెలిగించి. జావకాచి త్రాగించింది. దానితో కొంచెం స్పృహవచ్చి, ఏమేమో చెప్ప బోయింది ఆ అమ్మాయి. "వద్దమ్మా, ఇప్పుడు మాట్లాడలేవు, మళ్లీ సోషవస్తుంది, నెమ్మ దిగా పడుకోమని, మేముకూడా పడుకున్నాం.

ఆ మరునాడు మేము లేచేసరికి, ఆ అమ్మాయి కూడా లేచికూర్చుంది. మాతో పాటు ఆమెకు కూడా కొంచెం కాఫీయిచ్చి "—ఏమిటమ్మా నీసంగతి?" అని నాభార్య అడిగింది. అందుకు ఆమె "—అమ్మా మాది రామాపురం. నాతండ్రి నా చిన్నతనంలోనే చనిపోయాడు. మాతల్లికూడా యీమధ్యనే కాలంచేసింది. రెండురోజులముందు, నేను చెరువునుంచి నీళ్లు తెచ్చుకుంటున్నాను. త్రోవలో మా ఊరి జమీందారు చూచాడు నన్ను. అవెంటనే ఒక జవానును పంపాడు

నావద్దకు. రాత్రికి జమీందారుగారి బంగళాకు రమ్మన్నారు, తయారుగా వుండమని. ఆ జమీందారు ఇప్పటికి నాబోటి అబలలను ఎంతమందిని చెరచాడో లెఖ్ఖ-లేదు. గత్యంతరం లేక సరేనన్నాను. అప్పటికి సాయంత్రం మూడైంది. ఇక విచారిస్తూ కూర్చున్నలాభం లేదని తలచాను. వెంటనే బయలుదేరి ప్రక్క-అడవిలోపడ్డాను. ఆ అడవిలో తిరిగి తిరిగి, ఈ ఊరు చేరుకొనేటప్పటికి, ఊరంతా మాటుమణగి వుంది. రెండురోజులనుంచి భోజనం లేకపోవడంచేత, సోషవచ్చి మీ గుమ్మందగ్గర పడిపోయాను. ఆ తరువాత విషయం మీకు తెలిసిందే." అని తనస్థితికి దుఃఖించ నారంభించింది.

"మరేమీ భయం లేదమ్మా. నీ విచారాన్ని మరచిపో! ఇక్క-డ నీయిష్టం వచ్చినన్ని రోజులు వుండమ్మా!" అని నాభార్య ఊరడించింది.

"ఇక నే నెక్క-డకు వెళ్ళను. మీకు దయవుంటే, నాచేత ఊడిగం చేయించుకుంటూ, నాకింత గంజిమాత్రం పోస్తూ వుండండి, నా కదే పదివేలు." అంది దీనంగాఆమె.

"నీవేమీ ఊడిగం గీడిగం చెయ్యవద్దు. నీకు వుండాలని వుంటే, మాతోపాటే యింత తింటూ, నాకు ఆ సరాగామాత్రం వుండు. మాకూ పిల్లాజెల్లా ఎవరూ లేరు." అని నా భార్య చెప్పింది.

ఆమె నాభార్య, చాలా అన్యోన్యంగా వుంటున్నారు, అప్పచెల్లెళ్ళరీతిగా. ఆమె తన దుఃఖస్థితిఅంతా మరచి, చాలా సంతోషంగా ప్రవర్తిస్తోంది మాయింట్లో.

---

## కథాంజలి పాఠకుల తమాషాలు

- ప్రతినెలా కథాంజలిలో ప్రకటితమైన ఒకచక్క-ని తమాషాకు ఒక రూపాయి బహుమతియివ్వబడును.
- తమాషాలు పంపువారు నెలకు ఒకటికంటె ఎక్కు-వపంపకూడదు.
- తమాషాలు అనుకరణాలు గాని అనువాదాలుగాని పనికిరావు.
- ఆయానెలల్లో బహుమతి పొందిన వారికి మరునెల 10 తేదీనాటికి డబ్బు పంపబడును.

మేనేజరు:

**కథాంజలి**

జి. టి. మదరాసు.

---